# నయనానందకరం నీలిమ నర్తనం



వైశాఖ కళావేదికపై ఆదివారం సాయంత్రం కూచిపూడి నృత్యం చేస్తున్న కాకర్లపూడి నీలిమ

(కల్చరల్ కంట్రిబ్యూటర్)

విశాఖపట్నం, అక్టోబరు 27 (న్యూస్‌టుడే): కూచిపూడి కళాక్షేత్రంలో శిక్షణ పొందుతున్న కాకర్లపూడి నీలిమరాజు ఆదివారం సాయంత్రం వుడాపార్కులోని వైశాఖ కళావేదికపై చేసిన నృత్యం నయనానందకరంగా వుంది. చక్కని రూపంతో ఈ కళాకారిణి నృత్య, నృత్తాల్లో చూపిన ప్రతిభ ప్రశంసనీయం. ఈమె నర్తనంలో అష్టలక్ష్మి (రాగమాలిక), కలయయశోది (రాగమాలిక-తరంగం), సారసముఖి (గౌడమల్హార్ రాగం), స్వైరిణి జావళి (కళ్యాణి రాగం) మొదలైన అంశాలు అందమైన అభినయంతో, సొగసైన ఫుట్‌వర్క్‌లో అలరించాయి. ప్రదర్శన మధ్యలో డాక్టర్ లాలిత్‌కుమార్ గుప్తా, విశాఖవేలీ స్కూలు విద్యార్థిని ఎస్. శిల్పరేఖ, సత్యసాయి విద్యావిహార్ విద్యార్థిని వి. అర్పిత రామప్రియరాగంలో 'కొలువైతివా' దరువు, అరుణారాగంలో జతిస్వరం చక్కని సమన్వయంలో రమణీయంగా చేసి మెప్పించారు. బొండాడ శ్రీరాం వ్యాఖ్యానం చేశారు. సద్గురువు ఎ.బాలకొండలరావు (నట్టువాంగం), బి.వరహాలు (గాత్రం), పట్రాయని నారాయణమూర్తి (వీణ), ఎ. సత్యవిశాల్ (వయోలిన్), జి. వెంకట్రావు (మృదంగం) గాత్ర, వాద్య సహకారమందించారు. కళాకారులను వుడా సాంస్కృతిక మండలి సభ్యుడు నటరాజ పరమేశ్వరన్ పరిచయం చేయగా సంయుక్త కార్యదర్శి వర్మ వారి ప్రతిభను కొనియాడి సత్కరించారు.

27th Oct 1996 EENADU